## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పరిగి: విద్యుత్ సరఫరాకు శనివారం అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ హరిక్రిష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిగి సబ్‌స్టేషన్, రంగంపల్లి సబ్‌స్టేషన్లలో కొత్త లైన్ పనుల కారణంగా రెండు సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి తమకు సహకరించాలని హరికృష్ణ పేర్కొన్నారు.

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ధారూర్: మండల పరిధిలోని మోమిన్‌కలాన్ గ్రామంలో యంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద మంజూరైన రూ.10లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను శుక్రవారం బీజేపీ నాయకులు ప్రారంభించారు. ఎంపీ కోటా కింద గ్రామాల్లోని జొన్నల బిచ్చప్ప ఇంటి నుంచి అంజిరెడ్డి ఇంటివరకు, పార్కు నుంచి బిచ్చప్ప ఇంటివరకు రోడ్డు మంజూరయ్యింది. ఈ రోడ్డు నిర్మాణ పనులను దిశ కమిటీ సభ్యులు వడ్ల నందు, పాండుగౌడ్, వివేకనందారెడ్డి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

### పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయంలో హోమం


హోమం నిర్వహిస్తున్న పండితులు

దుద్యాల్: మండల పరిధిలోని పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక హోమం నిర్వహించామన్నారు. ప్రతీ పౌర్ణమి రోజున ప్రత్యేక హోమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. భక్తులు ఎవరైనా పాల్గొనాలనే ఆసక్తి ఉంటే ఒక రోజు ముందుగా తమను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జయరాములు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### గ్రామాభివృద్ధికి కృషి


మల్లారెడ్డిగూడలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జంగయ్య

షాబాద్: గ్రామాభివృద్ధికి నిరంతరం తన కృషి చేస్తానని మల్లారెడ్డిగూడ మాజీ సర్పంచ్ చందిప్ప జంగయ్య అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని మల్లారెడ్డిగూడలో రూ.5 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. గ్రామ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామన్నారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు.

### కులమతాలకు అతీతంగా పండుగలు


నక్కలపల్లిలో ఇఫ్తార్ విందులో అంజయ్యగౌడ్ తదితరులు

మొయినాబాద్‌రూరల్: కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకున్నప్పుడే ఆనందాన్ని ఇస్తాయని గౌడ సంఘం మండల అధ్యక్షుడు అంజయ్యగౌడ్ అన్నారు. మండల పరిధిలోని నక్కలపల్లిలో మాజీ సర్పంచ్ స్వప్న ఆధ్వర్యంలో మైనార్టీలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షుడు అంజయ్యగౌడ్ పాల్గొని మాట్లాడుతూ కులమతాలకు అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడు ఆనందంగా ఉంటామన్నారు.

### శబరిమలకు గోరక్షక యాత్ర

అబ్దుల్లాపూర్‌మెట్: గోవుల సంరక్షణకు కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన 'గోరక్షక మహా పాదయాత్ర' శుక్రవారం శబరిమల కొండకు చేరిందని గురుస్వామి బాలకృష్ణ తెలిపారు. సెప్టెంబర్ 27న కశ్మీర్‌లోని లాల్‌ఛౌక్‌లో అయ్యప్ప ఇరుముడితో పాటు గోవుతో నగరానికి చెందిన బాలకృష్ణ.. చేపట్టిన యాత్ర 6 నెలలకు చేరుకుంది. స్థానిక తొర్రూనూని ప్రవీణ్‌కుమార్‌గౌడ్ గురుస్వామి పాల్గొన్నారు.


తాండూరు రూరల్: గాజీపూర్‌లో..


కొడంగల్: రంగులు చల్లుకుంటున్న చిన్నారులు


మోమిన్‌పేటలో..


పూడూరు: హోలీ ఆడుతున్న యువకులు


దౌల్తాబాద్: రంగులు పూసుకుంటున్న చిన్నారులు

# హోలీ.. ఆనందాల కేళి


అనంతగిరి: హోలీ సంబురాల్లో మాజీ ఎమ్మెల్యే ఆనంద్

నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం అర్ధరాత్రి ఆయా గ్రామాల్లో కాముని దాహనం చేశారు. శుక్రవారం హోలీ సంబరాల్లో పాల్గొని, డప్పులు, బ్యాండులతో డ్యాన్స్ చేస్తూ యువకులు ఎంజాయ్ చేశారు. మహిళలు సైతం వీధుల్లోకి వచ్చి హోలీ ఆడారు. చిన్నారులు వీధుల్లో తిరుగుతూ రంగులు పూసుకున్నారు. ఉదయం నుంచే చిన్నాపెద్ద తేడా లేకుండా రంగుల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువకులు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. అనంతరం ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


అనంతగిరి: వికారాబాద్‌లో సంబురాల్లో మార్వాడీ కుటుంబాలు


ధారూర్: హోలీ ఆడుతున్న ఉపాధి హామీ కూలీలు


మర్పల్లి: రంగులు చల్లుకుంటున్న యువకులు


యాలాల: హోలీలో మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సిద్రాల శ్రీనివాస్ తదితరులు


బంట్వారం: హోలీ సంబురాల్లో చిన్నారులు


దుద్యాల్‌లో హోలీ సంబురాల్లో యువకులు, ఎస్‌ఐ యాదగిరి


కుల్కచర్లలో గ్రామస్తులు..


దోమ: బొంపల్లిలో యువకులు..


బషీరాబాద్: మైల్వార్‌లో చిన్నారులతో హోలీ ఆడుతున్న ఎస్‌ఐ శంకర్


బొంరాస్‌పేటలో బీజేపీ నాయకులు..


కొడంగల్ రూరల్: పట్టణంలోని సన్‌సిటీ కాలనీలో కామదహనం

# పంట పొలాల్లో జంతువుల వ్యర్థాలు

- ఆందోళనలో కర్షకులు
- అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకోలు


పాలేపల్లిలో వరి పొలాల వద్ద జంతువు వ్యర్థాలు

దోమ: జంతువుల వ్యర్థాలు పంట పొలాల్లో వేస్తుండడంతో కర్షకులు ఆందోళన చెందుతున్నారు. తమ పంటలు పాడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమ మండల పరిధిలో పాలేపల్లి గ్రామ సమీపంలోని చెరువు వెనుక భాగంలోని వరి పొలాల్లో కొందరు వ్యక్తులు జంవుతులను చంపి వాటి వ్యర్థాలను అక్కడే పడేస్తున్నారు. అక్కడ కుక్కలు తదితర జంతువులు వాటికోసం వచ్చి పొలాలను పాడుచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వ్యక్తులు జంతువుల మాంసానికి అలవాటు పడి వాటి వ్యర్థాలను పంట పొలాల్లో పడేస్తున్నారని దీంతో తమ పంటలు పాడవుతున్నాయని మండిపడుతున్నారు. అటువైపే చెరువు ఉండడంతో జంతువుల వ్యర్థాలను చెరువులో కూడా పడేయడంతో అందులోని చేప పిల్లలు మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ విషయాన్ని గ్రహించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

### 20న తైబజారు వేలం

ఆమనగల్లు: తై బజారు 2025–26 సంవత్సరానికి ఈ నెల 20న పుర కార్యాలయంలో వేలంపాట నిర్వహించనున్నామని మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.2.75 లక్షల విలువైన డీడీని ఏదైనా జాతీయ బ్యాంకులో తీసి, 19వ తేదీలోపు మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. అలాగే కోడివ్యర్థాల సేకరణ వేలంలో పాల్గొనే వారు రూ.25 వేల డీడీ అందించాలన్నారు. డీడీలు చెల్లించిన వారు మాత్రమే వేలంలో పాల్గొనాలని, ప్రభుత్వ నిబంధనల మేరకే నిర్వహిస్తామని పేర్కొన్నారు.

### ఘనంగా బ్రహ్మోత్సవం


ధ్వజారోహణంలో భక్తులు

ఆమనగల్లు: తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామంలో వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం ఆలయ అర్చకులు రామాచార్యులు ఆధ్వర్యంలో ధ్వజారోహణం, భేరీపూజ, దేవతాహ్వాన హోమం, పూజలు చేశారు. కార్య క్రమంలో మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, నాయకులు శంకర్, రవి, యాదయ్య, శ్రీను, జంగయ్య, వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మొండి వైఖరి మానుకోవాలి


పరిగి: సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


దౌల్తాబాద్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పరిగి: కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని మానుకోవాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభలో స్పీకర్ గౌరవాన్ని తగ్గించేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. శాసనసభ సమావేశాల్లో ప్రజా సమస్యలపై మాట్లాడే హక్కు ప్రతిపక్షాలకు లేదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్పీకర్‌పై మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఎలాంటి తప్పుడు పదాలు ఉపయోగించలేదన్నారు. మాజీ మంత్రిని సభ నుంచి సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, బలాల, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: శాసనసభలో రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీమంత్రి ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారనే భయంతోనే సస్పెండ్ చేశారన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మహిపాల్, కేశవరెడ్డి, శంకర్, ఆశప్ప, సంతోష్, రమేష్, బాల్‌రాజు, మంజులాల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాలు భర్తీ చేయాలి

షాద్‌నగర్: ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్స్‌తో పాటు అన్ని రకాల పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని కోరుతూ ఐదు రోజులుగా షాద్‌నగర్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన దీక్షలు చేపడుతున్నారు. ఈ దీక్ష శిబిరానికి శుక్రవారం గోవింద్ విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్గీకరణ అమలులో లేకపోవడంతో కొన్ని దశాబ్దాలుగా విద్య, ఉద్యోగ రంగాల్లో మాదిగలకు ఎంతో అన్యాయం జరుగుతోందని అన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. దీని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17న అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతామని ప్రకటించిన నేపథ్యంలో మాదిగలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్గీకరణ అమలు చేసేంత వరకు సమష్టిగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ మాదిగ, నాయకులు భిక్షపతి, శివ, పరుశరాం, చిత్ర శ్రీను, చెన్నగళ్ల శ్రావణ్‌కుమార్, పాండు, సురేష్, బాల్‌రాజ్, శేఖర్, నాగేష్ పాల్గొన్నారు.

# తండాల్లో ఘనంగా ఓరి పండుగ


ముచ్చుకుంట తండాలో పండుగలో పాల్గొన్న గిరిజనులు

దుద్యాల్: తండాల్లో ఓరి పండుగను శుక్రవారం వినూత్నంగా నిర్వహించుకున్నారు. సాధారణంగా గ్రామాల్లో హోలీ సందర్భంగా రంగులు చల్లుకుని జరుపుకుంటారు. కానీ తండాల్లో మాత్రం కాముడి దహనం మరుసటి రోజు ఉదయం నుంచి ఓరి పండుగను నిర్వహిస్తారు. తండాల్లో ప్రతీ ఇంటికి మేక మాంసం పంపిణీ చేసుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. మండల పరిధిలోని, ముచ్చుకుంట తండా, వాల్య నాయక్ తండా, రోటిబండ తండా, పులిచర్లకుంట తండా, సాగారం తండా, చెట్టుపల్లి, గడ్డమీది తండాల్లో ఈ పండుగను నిర్వహించుకున్నారు.

**పండుగ ప్రత్యేకత..**

నాయక్, కారుబార్ అనే ఇద్దరు ఓరికోసం బాధ్యతలు తీసుకుంటారు. వారితో పాటు తండాకు చెందిన పెద్ద మనుషులు అందరిని కలుపుకుని ఒకే దగ్గర చేరి ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. అందులో భాగంగానే శుక్రవారం ముచ్చుకుంట తండాలో ఓరి పురస్కరించుకుని దాదాపు రూ. 50వేలు వెచ్చించి మేకలను కోసి తండా వాసులందరికీ మాంసం పంచిపెట్టారు. తండా వాసులు ప్రతిఒక్కరూ కూడా గ్రామంలో ఒక అనువైన ప్రదేశానికి చేరుకుని అక్కడే ఆడ, మగ తేడాలేకుండా అందరు కలిసి కట్టుగా ఈ పండుగను జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు రూప్ల నాయక్, వాల్యా నాయక్, కిషన్ నాయక్, చందర్ నాయక్, శంకర్ నాయక్, హీర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వం రద్దు చేయాలని ధర్నా

అనంతగిరి: స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్‌లో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి అహంకార పూరిత వ్యాఖ్యలు చేశారన్నారు. దళితుడు స్పీకర్ అయినందునే బీఆర్‌ఎస్ ఓర్వలేకపోతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమార్, మాజీ ఎంపీపీ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.


అనంతగిరి: జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**బహిరంగ క్షమాపణ చెప్పాలి**

మోమిన్‌పేట: మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి చేసిన అనుచిత వాఖ్యల పట్ల బహిరంగ క్షమాపణ చెప్పాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు సుభాష్, జిల్లా ఉపాధ్యక్షుడు సుభాష్‌గౌడ్, సురేందర్, మాణయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సిరాజొద్దీన్, ఎజాస్ పటేల్, వెంకటేశం, చంద్రయ్య, ఎరాజ్, పాష, రవి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పూడూరులో..**

పూడూరు: కాంగ్రెస్ చేస్తున్న సామాజిక న్యాయాన్ని జీర్ణించుకోలేని కల్వకుంట్ల కుటుంబం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై కక్ష కట్టడం బాధాకరమని పీఏసీఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్ పేర్కొన్నారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అతని అహంకారానికి నిదర్శనమన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో ప్రతిపక్ష నేతగా బట్టి విక్రమార్క ఉంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపులకు ఆజ్యం పోసి నాడు ప్రతిపక్ష హోదాను తొలగించారన్నారు. సభలో కీలక పదవుల్లో స్పీకర్, ఉప ముఖ్యమంత్రిగా దళితుడు ఉన్నారనే అహంకారంతో కేసీఆర్ సభకు రావడం లేదని విమర్శించారు.

**రాజీనామా చేయాలి..**

ధారూర్: శాసనసభలో స్పీకర్‌ను ఉద్దేశించి అహంకార పూరితంగా మాట్లాడిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

**బంట్వారంలో..**

బంట్వారం: స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేషం డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలో జగదీశ్వర్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు.


మోమిన్‌పేట: జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న మహేందర్‌రెడ్డి తదితరులు

దుద్యాల్: బీఆర్‌ఎస్ నాయకులు మెప్పు కోసం సీఎంను విమర్శించడం తగదని, సీఎంను విమర్శించే స్థాయి కొడంగల్ బీఆర్‌ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ దుద్యాల్ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్ పేర్కొన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారన్నారు.

# ఉపాధిహామీ పనులపై ఆడిట్

వివరాలు సేకరిస్తున్న అధికారి డేవిడ్


కూలీల వివరాలు సేకరిస్తున్న డేవిడ్

దుద్యాల్: మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన సామజిక తనిఖీ శుక్రవారం ప్రారంభమయ్యాయి. 2023–2024 సంవత్సరానికి సంబంధించి చేపట్టిన పనుల యొక్క సామాజిక తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న ప్రతీ కూలీ ఇంటికి వెళ్లి వారి వివరాలను సేకరిస్తున్నారు. వారు పనులకు హాజరయ్యారా? లేదా? వంటి పూర్తి వివరాలను కూలీలను అడిగి తెలుసుకుంటున్నారు. పనులకు హాజరు కాకుండానే కూలి తీసుకున్నారా? అనే కోణంలో వివరాలు నమోదు చేస్తున్నారు. జాబ్ కార్డు ద్వారా పనులు చేసిన రోజులను లెక్కిస్తున్నారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడ్డారని తెలిస్తే వారి వివరాలు తమకు అందజేయాలని ఆడిట్ అధికారి కూలీలను కోరుతున్నారు.